# తెలంగాణ

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం





హైదరాబాద్, విజయవాడ | మంగళవారం | 07-04-2026 | పేజీలు : 6


## అధికారం అంటే గొప్ప బాధ్యత

- పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామన్న భట్టి
- అధికారం అంటే హోదా కాదన్న డిప్యూటీ సీఎం
- 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడి



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా పిప్రి బహిరంగ సభలో మాట్లాడుతూ, 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామని, తమకు అధికారం అంటే హోదా కాదు, బాధ్యత అని ఆయన అన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ. 5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని తీసుకువచ్చామని, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేగంగా సాగుతోందని చెప్పారు. సామాజిక అంతరాలు లేని సమాజం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' నిర్మిస్తున్నామని తెలిపారు. ఆదాయాన్ని సృష్టించి, ఆ సంపదను ప్రజలకే పంచడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నాడు పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేస్తామని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు.



# త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం

- ఆదిలాబాద్ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి
- త్వరలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేస్తామని వెల్లడి
- బాసర ఆలయ అభివృద్ధికి రూ.220 కోట్ల మంజూరు చేసినట్లు పేర్కొన్న సీఎం

ఎన్నికలకు ముందు పీపుల్స్ మార్చ్ పేరుతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర పిప్రి నుంచే మొదలయిందని... ఇక్కడి ప్రజలు ఇచ్చిన ధైర్యంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పిప్రిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై ఆయన వరాల జల్లు కురిపించారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్షాలను నిర్బంధించే సంస్కృతి ఉండేదని, కానీ తమ 'ప్రజాపాలన'లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా వేదికలపై మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామని సీఎం తెలిపారు. పార్టీలకు అతీతంగా, తమ ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో కూడా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు.

2

## చొరబాటుదారులను బాధితులుగా చూపిస్తున్న కాంగ్రెస్ - స్వదేశీ ప్రజలను ముప్పులోకి నెట్టే ప్రయత్నం

- 'మహిళా రిజర్వేషన్ చట్టం వల్ల రాష్ట్రాల ప్రాతినిధ్యానికి ఎలాంటి ధోకా ఉండదు'
- అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం విమర్శల వర్షం గుప్పించారు. అసోంలో చొరబాటుదారులకు కాంగ్రెస్ మద్దతు ఇస్తోందని, అక్రమ భూఆక్రమణలకు వ్యతిరేకంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అడ్డుకుంటోందని ఆరోపించారు. బార్పేటలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన, చొరబాటుదారులను 'బాధితులు'గా పరిగణించే చట్టాలను తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, దీని ద్వారా స్వదేశీ ప్రజలు ప్రమాదంలో పడుతుందని మోదీ పేర్కొన్నారు.

"బీజేపీ అసోంలోని అక్రమ భూఆక్రమణలను అరికట్టాలని చూస్తోంది. కానీ కాంగ్రెస్ బహిరంగంగానే చొరబాటుదారులకు మద్దతు ఇస్తోంది. పైగా అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్టవేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకిస్తోంది. అసోంలో కాంగ్రెస్ ఎలాంటి చట్టాన్ని తీసుకురావాలని అనుకుంటోందంటే, ఎవరైనా చొరబాటుదారుడు అనే పదాన్ని ఉపయోగిస్తే, వారు జైలుకు వెళ్లే పరిస్థితి వస్తుంది. కాంగ్రెస్ పార్టీ చట్టంలోనే చొరబాటుదారులను 'బాధితులు'గా పరిగణిస్తుంది. దీని వల్ల మెజారిటీ స్వదేశీ ప్రజలు జైలు శిక్ష ముప్పును ఎదుర్కోవాల్సి వస్తుంది."

శ్రీమంత శంకరదేవ, మాధవదేవ, దామోదరదేవ, హరిదేవ్ మొదలైన వైష్ణవ సాధువుల పవిత్ర మఠాలకు చెందిన వేల బిగాల భూమి

మిగతా 2లో

## తులం బంగారం హామీని త్వరలోనే నెరవేరుస్తాం

మంత్రి శ్రీధర్ బాబు

- ఇప్పటికే మెజారిటీ హామీలను అమలు చేశామని వెల్లడి
- సీఎం, మంత్రుల మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని కొట్టిపారేసిన వైనం



## 'సీఎం దేవుడేమీ కాదు! మోదీ, పినరయి విజయన్ అహంకారులు'- రాహుల్ గాంధీ



ప్రధాని నరేంద్ర మోదీ, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇద్దరూ 'అహంకారులు' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. వాళ్లిద్దరూ ప్రజలతో కలిసి పనిచేయడం కంటే, వారిపై పాలన సాగించాలనే మనస్తత్వం కలిగినవారని ఆయన ఆరోపించారు. కేరళలోని త్రిస్సూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడిన రాహుల్ గాంధీ, కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్, అధికార ఎల్‌డీఎఫ్ మధ్యే ఉంటుందన్నారు. అయితే ఎల్‌డీఎఫ్‌కు బీజేపీ లోపాయికారంగా సహకరిస్తోందని విమర్శించారు."ఎల్‌డీఎఫ్‌కు ఒక అదృశ్యహస్తం సహాయం చేస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం నిజమైన వామపక్షంలా పరిపాలన చేయడం లేదు. దీన్ని అధికార సీపీఎం కార్యకర్తలు కూడా అంగీకరిస్తారు. వాస్తవానికి దేశవ్యాప్తంగా చూసుకుంటే బీజేపీ తన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ అని భావిస్తోంది. కేరళలో అయితే కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌ను ప్రధాన ప్రత్యర్థిగా చూస్తోంది. దీనికి నిదర్శనం ఏమిటంటే, ప్రధాని మోదీ ఇతర చోట్ల తన ప్రసంగాల్లో దేవుడు, దేవాలయాలు, మతం గురించి మాట్లాడతారు. కానీ కేరళలో సీపీఎం నాయకులతో సంబంధం ఉన్న శబరిమల బంగారం మాయమైన అంశంపై

మిగతా 2లో

## దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదు

### పుష్కలంగా ఆహార నిల్వలు : కేంద్రం కీలక ప్రకటన

### నిత్యావసర వస్తువుల ధరల విషయంలో కీలక

2లో




## తండ్రీకొడుకుల లాకప్ డెత్ కేసు- 9మంది పోలీసులకు మరణశిక్ష

2లో



## పాకిస్థాన్ బెదిరింపులపైనా మోదీ స్పందించలేదు- ప్రధాని రాజీనామా చేయాలి : మమత



# త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం

త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం రాబోతోందని, వీలైతే జూన్ 2వ తేదీన దీనికి శిలాఫలకం వేస్తామని ప్రకటించారు. వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవాడను ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నామని, దీని ద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు.తమ్మిడిహెట్టి నుంచి ప్రాణహిత ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని, ఇందుకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వేలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో త్వరలోనే యూనివర్సిటీని నిర్మిస్తామని, అలాగే బాసర క్షేత్రాన్ని దేశంలోనే గొప్పగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ సర్కారు తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు త్వరలోనే శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. ఈ జిల్లాను పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

త్వరలోనే ఆదిలాబాద్‌కు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్నటువంటి ఆలయాలన్నింటిని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి పిప్పిరిలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు.

**వారు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు కాదు :**

ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు, నిరంకుశత్వంపై పోరాడినటు వంటి వీరులు, కుమురంభీం లాంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాటం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం లాంటి సదుపాయాలు ఇంకా దక్కలేదని వివరించారు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకుని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోరాడారని సీఎం తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం తమది కాదని వివరించారు. గతంలో సీఎం వస్తుంటే ప్రతిపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినప్పటికీ, అన్ని నియోజకవర్గాలకు నిధులు ఇస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు తమకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే తప్ప శత్రువులు కాదని తెలిపారు. "జూన్ రెండో తేదీలోగా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి శిలాఫలకం వేసే బాధ్యతను మేమంతా తీసుకుంటాం.

ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగానే కాకుండా, ఒక పారిశ్రామిక కేంద్రంగా మారుస్తాం. ఆదిలాబాద్ ప్రాంతంలో వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవాడను మంజూరు చేసి ఇక్కడ ఉండే ఆదివాసీ బిడ్డలకు, చదువుకున్న యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇప్పించేందుకు కృషిచేస్తున్నారు. ఇందుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఆదిలాబాద్‌కు యూనివర్సిటీ ఇవ్వడమే కాకుండా, ప్రారంభోత్సవ కార్యక్రమానికి త్వరలోనే నేను వస్తా"

**మండలాలు, జిల్లాల హద్దులు మార్చేది అప్పుడే :**

2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే ప్రజల ఆకాంక్షల మేరకు హద్దులు మారుస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లను పేదల ఖాతాల్లో జమచేశామన్న ఆయన సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా? అని ప్రశ్నించారు. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం దేశంలో మరొకటి లేదని అన్నారు.

యువత మత్తుబాట వదిలి మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నట్లుగా తెలిపారు. ఆదాయం పెంచాలి, పేదలకు పంచాలి అనే ఆశయంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. బాసర ఆలయం అభివృద్ధికి రూ.220 కోట్లు మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే గొప్ప సరస్వతి ఆలయంగా బాసరను అభివృద్ధి చేస్తామన్నారు. గూడెం సత్యనారాయణ ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు.

**ఆదిలాబాద్‌ను అగ్రగామిగా నిల్పుతాం :**

విద్యా, ఉద్యోగ, ఉపాధి కల్పనలో ఆదిలాబాద్‌ను అగ్రగామిగా నిలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడని ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని తెలిపారు. అంతకుముందు ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గిరిజన జిల్లాగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లాకి విమానాశ్రం సౌకర్యాన్ని కల్పించి పర్యాటకంగానే కాకుండా పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరిలో నీళ్లు పారిస్తామన్నారు. గూడెం సత్యనారాయణస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు.

# చొరబాటుదారులను బాధితులుగా చూపిస్తున్న కాంగ్రెస్ - స్వదేశీ ప్రజలను ముప్పులోకి నెట్టే ప్రయత్నం: మోదీ

బార్పేటలో ఉంది. ఆ భూమిని చొరబాటుదారులు ఆక్రమించుకు నేందుకు కాంగ్రెస్ అనుమతించింది. దీనితో చాలా భూభాగం అక్రమ ఆక్రమణలకు గురైంది' అని మోదీ ఆరోపించారు.

**కాంగ్రెస్‌కు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం!**

అసోం సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని నొక్కి చెబుతూ, బోడో సామాజిక వర్గానికి చెందిన 'హుదుమ్ పూజ', కోచ్-రాజ్‌బోంగ్షి వర్గానికి చెందిన 'బాతౌ' అనేవి అసోం సంస్కృతి, ప్రకృతి, విశ్వాసాల మధ్య ఉన్న సామరస్యానికి ఉదాహరణలుగా ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం రాష్ట్ర ప్రయోజనాల కంటే, రాజకీయ అధికారానికే అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, అందువల్ల అసోం సంప్రదాయాలకు గొప్ప నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు.

**మహిళా రిజర్వేషన్స్ వల్ల నో ప్రోబ్లం!**

మహిళా రిజర్వేషన్ చట్టం అమలు కోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తుండడంపై విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. దీనిపై కూడా మోదీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వల్ల ఏ రాష్ట్ర ప్రాతినిధ్యానికీ భంగం వాటిల్లదని ఆయన పేర్కొన్నారు. అందువల్ల అన్ని రాజకీయ పార్టీల నేతలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాల్లో అమలులో ఉన్న జనాభా నియంత్రణ చర్యల గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

"ఏప్రిల్ 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో మేము చర్చించాం. దేశంలోని సోదరీమణుల, కుమార్తెల హక్కులకు సంబంధించిన ఈ పనిని ఏకగ్రీవంగా ముందుకు తీసుకెళ్లాలని మేము అందరినీ కోరాం. అయితే కొందరు వ్యక్తులు ఈ గొప్ప కార్యంపై గందరగోళం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి దేశంలోని అన్ని రాష్ట్రాలు దీనివల్ల ప్రయోజనం పొందుతాయి. దీని వల్ల ఏ రాష్ట్రానికి నష్టం వాటిల్లదు. జనాభా నియంత్రణ ఎక్కువగా ఉన్న ఈశాన్య రాష్ట్రాలు కావచ్చు లేదా దక్షిణాది రాష్ట్రాలు కావచ్చు. వారి ప్రాతినిధ్యం ఏమాత్రం తగ్గదు. మహిళల కోసం అదనపు సీట్లు కేటాయించేలా మేము ఏర్పాట్లు చేస్తున్నాం. అలాగే ప్రస్తుతం ఉన్న సీట్లను మరింత పెంచాల్సిన అవసరం ఉంది. అందుకే, ఈ చట్టాన్ని అందరూ కలిగి ఆమోదించేలా రాజకీయ పార్టీల నేతలపై ఒత్తిడి తీసుకురావాలని నేను ప్రత్యేకంగా అసోం సోదరీమణులను కోరుతున్నాను."

దేశంలోని నియోజకవర్గాల పునర్విభజన కోసం 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా నిర్ణయించారు.

దీనికి అనుగుణంగా డీలిమిటేషన్ చట్టాన్ని సవరించనున్నారు. ఈ చట్టాన్ని ఆమోదించడానికి 2/3వ వంతు మెజారిటీ అవసరం. అందుకే ప్రతిపక్ష పార్టీల మద్దతు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఏప్రిల్ 16 నుంచి జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే దీనిపై చర్చించనున్నారు.

# 'సీఎం దేవుడేమీ కాదు! మోదీ, పినరయి విజయన్ అహంకారులు'- రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు

మాత్రం మాట్లాడరు. ఎందుకంటే కేరళ ముఖ్యమంత్రిని, సీపీఎంను రక్షించాలని ఆయన కోరుకుంటున్నారు. ఎల్‌డీఎఫ్‌ను కాపాడడం కోసం ఆయన కేరళలో దేవుడిని, హిందూత్వాన్ని, దేవాలయాలను మర్చిపోయారు."

– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

నన్ను టార్గెట్ చేశారు!

ప్రతిపక్ష నేతల విషయంలో బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ ఇష్టారీతిన ఉపయోగించుకుంటున్నాయని రాహుల్ గాంధీ విమర్శించారు. "నేను వారిని విమర్శిస్తున్నాను కాబట్టి నా ప్రభుత్వ నివాసాన్ని, నా పార్లమెంట్ సభ్యత్వాన్ని లాగేసుకున్నారు. నాపై కేసులు పెట్టి, విచారణ చేశారు. కానీ కేరళ ముఖ్యమంత్రిని, ఆయన కుటుంబాన్ని మాత్రం తాకడం లేదు. ఆయనపై ఈడీ, సీబీఐ చర్యలు లేవు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు.'మేము ఇక్కడ ఒక పార్టనర్‌షిప్‌నకు (బీజేపీ, ఎల్‌డీఎఫ్) వ్యతిరేకంగా పోరాడుతున్నట్లు స్పష్టమవుతోంది. మణిపుర్‌లో మంటలు పెట్టినవారు, ఛత్తీస్‌గఢ్‌లో నర్సులపై దాడి చేసినవారు, మత ప్రాతిపదికను భారతదేశాన్ని విభజించి ద్వేషాన్ని, హింసను వ్యాప్తి చేస్తున్నవారే ఆ భాగస్వాములు' అని రాహుల్ గాంధీ అన్నారు.

సీఎం దేవుడేమీ కాదు!

విజయన్ చిత్రంతో ఉన్న 'హూ ఎల్స్' (ఇంకెవ్వరు) అనే నినాదం ఉన్న ఎల్‌డీఎఫ్ ప్రచార బోర్డులపై కూడా రాహుల్ విమర్శలు గుప్పించారు. 'కేరళను పాలించడానికి ముఖ్యమంత్రి దేవుడు ఏమీ కాదు. రాష్ట్రంలో అపారమైన మేధస్సు, సామర్థ్యం ఉన్న మహిళలు, ప్రతిభావంతులు ఎందరో ఉన్నారు' అని పేర్కొన్నారు. హూ ఎల్స్ అనే నినాదం రాష్ట్ర ప్రజలను కించపరచడమేనని, అది అహంకారానికి పరాకాష్టగా అభివర్ణించారు.'మేము పోరాడుతున్నది సరిగ్గా ఇలాంటి అహంకార పూరిత మనస్తత్వంతోనే. మోదీ, అమిత్ షా, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మలది కూడా ఇదే మనస్తత్వం. తాము ప్రజలను పాలించడానికే ఇక్కడ ఉన్నామనే భావన వాళ్లది. అయితే తాము మాత్రమే పాలించగలమని చెప్పుకోవడానికి ఇది మహారాజుల కాలం కాదు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

మరోవైపు, కేరళలో ఏప్రిల్ 9న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం సీపీఎం నేతృత్వంలోని కూటమితో బీజేపీ డీల్ కుదుర్చుకుందని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. 10 ఏళ్లపాటు అధికారంలో కొనసాగడం కోసం అధికార ఎల్‌డీఎఫ్ తన సిద్ధాంతాలు, జవాబుదారీతనం, బాధ్యతల విషయంలో పూర్తిగా రాజీపడిందని ఆమె విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర కేరళ జిల్లాలోని పెరవూర్‌లో జరిగిన ఓ మీటింగ్‌లో వయనాడ్ ఎంపీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

# దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదు పుష్కలంగా ఆహార నిల్వలు : కేంద్రం కీలక ప్రకటన

పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దేశంలో నిత్యావసర వస్తువుల ధరల్లో ఎటువంటి అసాధారణ హెచ్చుతగ్గులేమీ లేవని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాలకు, అలాగే ఏవైనా అత్యవసర పరిస్థితులకు సరిపడా గోధుమలు, బియ్యం నిల్వలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి అనుపమ్ మిశ్రా వ్యాఖ్యానించారు."దేశంలో ఆహార భద్రత పరిస్థితిని వినియోగదారుల వ్యవహారాల శాఖ నిశితంగా గమనిస్తోంది. ఆహార పదార్థాల ధరలను పర్యవేక్షిస్తున్నాం. అలాగే ఆహార పదార్థాల నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాం. దేశవ్యాప్తంగా ఉన్న 528 కేంద్రాల నుంచి వినియోగదారుల వ్యవహారాల శాఖ ప్రతిరోజూ 40 రకాల వస్తువుల ధరలను పొందుతుంది. హోల్‌సేల్, రిటైల్ ధరలు మొబైల్ యాప్‌లో అప్డేట్ చేస్తున్నాం. ఇప్పటివరకు మేము గమనించిన వరకు నిత్యావసర వస్తువుల ధరల్లో ఎటువంటి అసాధారణ హెచ్చుతగ్గులు లేవు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పప్పుధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా ఉంది. ప్రభుత్వం వద్ద 28 లక్షల టన్నుల పప్పుధాన్యాల బఫర్ స్టాక్ ఉంది. ఉల్లిపాయలు, బంగాళదుంప, టమాటాల ఉత్పత్తి దాదాపు గతేడాది స్థాయిలోనే ఉంది." అని అనుపమ్ మిశ్రా పేర్కొన్నారు.

'రాష్ట్రాలతో సంప్రదింపుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు'

1955 నాటి నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం, వస్తువుల బ్లాక్ మార్కెటింగ్ లేదా నిల్వలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని అనుపమ్ మిశ్రా వెల్లడించారు. ఈ విషయంపై తాము రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, నిల్వల విషయంలో రాష్ట్రాలతో నిరంతరాయంగా సంప్రదింపులు జరిపేందుకు ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

**'దేశంలో మూడు రెట్లు అధికంగా ఆహార నిల్వలు'**

ప్రస్తుత బఫర్ నిబంధనల కంటే మూడు రెట్లు అధికంగా దేశంలో ఆహార ధాన్యాల నిల్వలు ఉన్నాయని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి సి. శిఖ తెలిపారు. దేశంలో ప్రస్తుతం సుమారు 222 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలు, దాదాపు 380 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. దీంతో మొత్తం ఆహార నిల్వలు సుమారు 602 లక్షల మెట్రిక్ టన్నులకు చేరాయని పేర్కొన్నారు. ఈ నిల్వలు ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాలను, అలాగే ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వాటిని తీర్చడానికి సరిపోతాయని వ్యాఖ్యానించారు. "ఇండోనేసియా, మలేసియా, రష్యా, ఉక్రెయిన్, అర్జెంటీనా, బ్రెజిల్ వంటి కీలక భాగస్వాముల నుంచి భారత్‌కు దిగుమతులు నిలకడగా కొనసాగుతున్నాయి. ఇది మొత్తం సరఫరా స్థిరత్వానికి దోహదపడుతోంది. ఆవాలు ఉత్పత్తి మెరుగుపడటం వల్ల, ముఖ్యంగా వంట నూనెల విభాగంలో దేశీయ లభ్యత కూడా బలపడింది." అని స్పష్టం చేశారు.

**రెండు రోజుల్లో 2 భారతీయ నౌకలు హర్మూజ్‌ను దాటాయి : ముకేశ్ మంగళ్**

పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయ నావికులందరూ సురక్షితంగా ఉన్నారని, అక్కడ సముద్ర కార్యకలాపాలు స్థిరంగా కొనసాగుతున్నాయని పోర్ట్స్, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ముకేశ్ మంగళ్ వెల్లడించారు. గత 24 గంటల్లో భారత జెండా ఉన్న నౌకలకు సంబంధించి ఎలాంటి దుర్ఘటనలు జరగలేదని పేర్కొన్నారు. గత రెండు రోజుల్లో ఎల్‌పీజీని తీసుకువెళ్తున్న భారత జెండా కలిగిన రెండు నౌకలు గ్రీన్ సంఘ్వీ, గ్రీన్ ఆశా హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయని తెలిపారు. పశ్చిమ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో ప్రస్తుతం 16 భారత జెండా కలిగిన నౌకలు ఉన్నాయని, వాటిలో మొత్తం 433 మంది భారతీయ నావికులు ఉన్నారని చెప్పారు.

**ఎల్‌పీజీ దిగుమతుల్లో సవాళ్లు : సుజాత శర్మ**

రష్యా చమురును దిగుమతి చేసుకునేందుకు భారత్‌కు అమెరికా ఇచ్చిన గడువు ముగిసిపోయినప్పటికీ, భౌగోళిక రాజకీయ అవాంతరాలు ఉన్నప్పటికీ భారత్ స్థిరమైన ఇంధన లభ్యతను కొనసాగించగలిగిందని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. అయితే ఎల్‌పీజీ దిగుమతులు, సహజ వాయువు సరఫరాలలో సవాళ్లు కొనసాగుతున్నాయని చెప్పారు. దేశం ముడి చమురు సేకరణ వ్యూహం పటిష్టంగా ఉందని అన్నారు. దేశంలో చమురు శుద్ధి కర్మాగారాలు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

"ఎల్‌పీజీ విషయంలో పరిస్థితి మరింత సంక్లిష్టంగా ఉంది. దేశ ఎల్‌పీజీ దిగుమతుల్లో గణనీయమైన భాగం అంటే సుమారు 60 శాతం గతంలో ఒక నిర్దిష్ట ప్రాంతం నుంచి దిగుమతి అయ్యేది. ప్రస్తుతం ఆ ప్రాంతం భౌగోళిక రాజకీయ అస్థిరతతో ప్రభావితమైంది. దీంతో ఎల్‌పీజీ దిగుమతుల్లో తగ్గుదల కనిపిస్తోంది. ఇది కొంత ఆందోళన కలిగించే విషయం." అని సుజాత శర్మ అభిప్రాయపడ్డారు.

**ఇరాన్ నుంచి సేఫ్‌గా భారత్‌కు వచ్చిన 1777 మంది**

పశ్చిమాసియాలో యుద్ధం వేళ అర్మేనియా, అజర్‌బైజాన్‌ల మీదుగా ఇరాన్ నుంచి 1,777 మంది భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది. ఇరాన్, అర్మేనియా, అజర్‌బైజాన్ దేశాల అధికారుల సహకారంతో ఇది సాధ్యమైందని పేర్కొంది. టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఇండియన్స్ తరలింపు ప్రయత్నాలను చురుకుగా సమన్వయం చేస్తోందని చెప్పింది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు.

## తులం బంగారం హామీని త్వరలోనే నెరవేరుస్తాం-మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై రాజకీయ దుమారం కొనసాగుతున్నవేళ... రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి రెండున్నరేళ్లు పూర్తవుతున్న తరుణంలో, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఒక యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, ఇప్పటికే మెజారిటీ హామీలను అమలు చేశామని, మిగిలినవన్నీ ఈ ఐదేళ్ల పదవీ కాలంలోనే నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా తులం బంగారం హామీని కూడా త్వరలోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీ కావాలనే '420 హామీలు' అంటూ ప్రజలను పక్కదారి పట్టిస్తోందని, వారి జిమ్మిక్కులను ప్రజలు నమ్మరని మంత్రి ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ప్రాక్టికల్‌గా ఉంటూ ఆచరణాత్మక పథకాలను రూపొందిస్తోందని, కొద్దిగా ఆలస్యమైనా ప్రతి మాటనూ నిలబెట్టుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. సీఎం ఒక కెప్టెన్‌లా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని, కేబినెట్ అంతా ఐక్యంగా ఉందని క్లారిటీ ఇచ్చారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవద్దని ప్రతిపక్షాలకు హితవు పలికారు.

## తండ్రీకొడుకుల లాకప్‌డెత్ కేసు - 9మంది పోలీసులకు మరణశిక్ష

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2020 నాటి సత్తాంకుళం తండ్రీకొడుకుల లాకప్ డెత్ కేసులో మధురైలోని ఒకటో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో దోషులుగా తేల్చి 9 మంది పోలీసులకు మరణశిక్ష (డబుల్ డెత్ సెంటెన్స్) విధించింది.

**ఇంతకీ ఏం జరిగింది?**

తమిళనాడు తూత్తుకుడి జిల్లా సత్తాంకుళంలో ఉండే జయరాజ్, అతని కుమారుడు బెనిక్స్ స్థానికంగా ఓ మొబైల్ షాపు నడుపుతుండేవారు. అయితే కొవిడ్-19 లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘించి షాపు తెరిచారనే ఆరోపణలో 2020 జూన్ 19న సత్తాంకుళం పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో తన తండ్రిని పోలీసులు కొడుతుండటంతో బెనిక్స్ అడ్డుకున్నాడు. దీంతో అతడిని కూడా అరెస్టు చేశారు. అనంతరం ఇద్దరినీ రాత్రంతా పోలీసులు చిత్రహింసలకు గురిచేశారు. మరుసటి రోజు ఉదయం ఒక పారిశుద్ధ్య కార్మికుడితో రక్తాన్ని శుభ్రం చేయించి ఆధారాలను ధ్వంసం చేసే ప్రయత్నం చేశారు. ఆ తరువాత తండ్రీకొడుకులపై 5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు, వారిద్దరినీ కోర్టులో హాజరుపరిచి కోవిల్‌పట్టి సబ్‌జైలుకు తరలించారు. అయితే అంతకు ముందు పోలీసులు తీవ్రంగా కొట్టడంతో తండ్రీకొడుకులు జూన్ 23న కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే మరణించారు. పోలీసు కస్టడీలో ఈ మరణాలు సంభవించడంతో సత్తాంకుళం ప్రాంతంలో తీవ్ర ఆగ్రహావేశాలకు దారితీశాయి. వ్యాపార సంఘాలు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి.

**సీబీఐ విచారణ**

ఈ కేసుపై సుమోటోగా విచారణ చేపట్టిన మద్రాస్ హైకోర్టు దర్యాప్తు చేపట్టాలని సీబీఐని ఆదేశించింది. ఆనాటి సత్తాంకుళం ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, సబ్-ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణన్, రఘు గణేశ్‌లతో సహా మొత్తం 10 మంది పోలీసులపై సీబీఐ కేసు నమోదు చేసింది. విచారణ సమయంలో ఒక పోలీసు అధికారి కొవిడ్ కారణంగా మృతిచెందారు. బాధితులు లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘించలేదని, వారిపై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని సీబీఐ దర్యాప్తులో తేలింది. బాధితుల గాయాల నుంచి కారుతున్న రక్తాన్ని వారితోనే తుడిపించినట్లు విచారణలో వెల్లడైంది. 2020 సెప్టెంబరులో సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2022లో అదనపు ఛార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించింది. తొలుత రాష్ట్ర పోలీసులు ఈ కేసును విచారణ చేశారు. అనంతరం హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కు బదిలీ చేశారు. సీబీఐ అధికారులు సమగ్ర విచారణ జరిపి 2500 పేజీల ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. మధురై జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టులో ఐదేళ్లకు పైగా ఈ కేసు విచారణ జరిగింది. వాటి ఆధారంగా దర్యాప్తు చేపట్టిన మధురై జిల్లా కోర్టు గతనెల 23న 9 మంది పోలీసులను దోషులుగా తేల్చింది.శిక్ష వివరాలను మార్చి 30న వెల్లడిస్తామని హైకోర్టు తెలిపింది. అయితే మార్చి 30న విచారణ సందర్భంగా, దోషులకు విధించాల్సిన శిక్షపై నివేదికలు సమర్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను న్యాయమూర్తి ఆదేశించారు. కాగా, ఏప్రిల్ 2న సీబీఐ తన వాదనలు వినిపిస్తూ దోషులకు మరణశిక్ష విధించాలని కోరింది. జయరాజ్, బెనిక్స్ కుటుంబ సభ్యులు కూడా దోషులకు మరణశిక్ష లేదా డబుల్ లైఫ్ ఇంప్రిజన్‌మెంట్ (జీవిత ఖైదు) వంటి కఠిన శిక్ష వేయాలని విన్నవించారు. దీంతో న్యాయమూర్తి ముత్తుకుమారన్ ఈ రోజు( ఏప్రిల్ 6న) నిందితులైన తొమ్మిది మంది పోలీసులను దోషులుగా నిర్ధరిస్తూ తీర్పునిచ్చారు. వాస్తవానికి మొత్తం 10 మంది పోలీసులపై హత్య కేసు నమోదు కాగా, వారిలో ఎస్ఎస్ఐ పాల్‌దురై కొవిడ్-19తో మరణించారు. మిగిలిన 9 మందిపై మధురై కోర్టు తాజాగా మరణశిక్ష విధించింది.

## పాకిస్థాన్ బెదిరింపులపైనా మోదీ స్పందించలేదు- ప్రధాని రాజీనామా చేయాలి : మమత కీలక వ్యాఖ్యలు

: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి విరుచుకుపడ్డారు. కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ రక్షణ మంత్రి హెచ్చరిస్తుంటే, మోదీ మౌనం వహించడం దారుణమన్నారు. బంగాల్ ఎన్నికల పర్యటనలో ఆయన ఆ విషయం గురించి ఎందుకు ప్రస్తావించలేదని మండిపడ్డారు. ఆయన బంగాల్‌లో జరిగే ఎన్నికలను పట్టించుకుంటారు కానీ, పాక్ బెదిరింపులకు పాల్పడినా ఒక్క మాట కూడా మాట్లాడరని దుయ్యబట్టారు. దాయాది దేశం బెదిరింపులకు మౌనం వహించినందుకు గానూ మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నాడియా జిల్లాలో జరిగిన ఎన్నికల సభలో మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు.

"పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన ప్రేలాపణలను బంగాల్‌లో సభలో ప్రధాని ఎందుకు ప్రస్తావించలేదు? పాక్ కోల్‌కతాపై దాడి చేస్తామని చెప్పినప్పుడు, మేం కఠిన చర్యలు తీసుకుంటాం అని మోదీ ఎందుకు అనలేదు? దేశానికి వచ్చే ఏ బెదిరింపునైనా మనం ఎలాగైతే అంగీకరించమో, అలాగే కోల్‌కతాకు వచ్చే హెచ్చరికలను కూడా మేం చూస్తూ ఊరుకోం"

– మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి

మరోవైపు, బీజేపీని ఉద్దేశిస్తూ సీఎం మమత బెనర్జీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు పహల్గాం తరహా దాడికి బీజేపీ బ్లూప్రింట్ సిద్ధం చేసిందా అని మమత ప్రశ్నించారు. మోదీ మౌనం వెనుక ఏదైనా బ్లూప్రింట్ ఉందా? ఎన్నికల ముందు మరో పహల్గాం దాడి జరగబోతోందా అని ప్రశ్నించారు. కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామంటే భారత పౌరులుగా తాము సహించమని మమత తెలిపారు. అయితే, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఆమె ఇలాంటి బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తింది. పహల్గాం ఉగ్రదాడిని మమత బ్లూప్రింట్ అని పేర్కొనడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేసింది.

అసలేం జరిగింది?

భవిష్యత్తులో భారత్ ఏదైనా దాడులకు పాల్పడితే, కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని ఇటీవల పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. ప్రతిదాడులను ఆ ప్రాంతం వరకూ తీసుకెళ్తామంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎక్కడైనా కొంతమంది మృతదేహాలను పడేసి, వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా భారత్ బూటకపు ఆపరేషన్ రూపొందించినట్లు నివేదికలు ఉన్నాయంటూ ఆయన ప్రేలాపణలు చేశారు. అయితే, వాటికి కచ్చితమైన ఆధారాలు ఆయన చూపలేదు.ఇది జరగడానికి ముందు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఇందుకుగానూ ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత చేపట్టిన వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లను ఆయన ఉదహరించారు.

**బంగాల్ ఎన్నికల సమరం**

ఇదిలా ఉండగా, అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న తరుణంలో బంగాల్‌లో రాజకీయాలు రోజురోజుకీ మరింత హీటెక్కుతున్నాయి. ప్రధాన పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నాయి. ఈ క్రమంలో నదియా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మమతా కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్, డీఎంకే మధ్య రహస్య ఒప్పందం ఉందని మమతా విమర్శించారు. బంగాల్‌కు చెందిన అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తమిళనాడుకు ఎన్నికల పరిశీలకులుగా పంపించారని ఆరోపించారు. అయితే, ఎన్నికల వేళ ఇతర రాష్ట్రాల్లో కొంతమంది అధికారులను బదిలీ చేస్తే, బంగాల్‌లో మాత్రం దాదాపు 500 మంది అధికారులను బదిలీ చేశారని దుయ్యబట్టారు. ఈ చర్యల వల్ల రాష్ట్ర అభివృద్ధి పనులు దెబ్బతిన్నాయని వ్యాఖ్యానించారు. అలాగే, బంగాల్‌లో కీలక స్థానాల్లో తమ అనుకూల అధికారులను నియమించి స్వేచ్ఛగా వ్యవహరించేలా ప్రయత్నిస్తున్నారని బీజేపీ ఉద్దేశిస్తూ మమతా ఆరోపణలు చేశారు.

# మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్

## బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

**కూకట్ పల్లి న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 6**అల్విన్ కాలనీ డివిజన్, భూదేవి హిల్స్ కాలనీలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ను తన నివాసం వద్ద జగద్గిరిగుట్ట పోలీసులు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పోనివ్వకుండా ఉదయాన్నే 5:30 ని!! లకు నిద్రలేపి అక్రమ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ పేదోళ్ల బ్రతుకులు మారుస్తామని చెప్పి 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను గాడి తప్పించి ఇప్పుడు పేదోళ్ల పొట్టకొట్టే విధంగా వ్యవహరిస్తున్నది అన్నారు. కాంగ్రెస్ ముమ్మాటికి ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి సర్కార్ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర అన్యాయం చేసింది అన్నారు. 6 గ్యారంటీలను పక్కనపెట్టి హైడ్రా ను తీసుకొచ్చి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడి రాక్షసానందం పొందిన దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అన్నారు.



గ్రేటర్ పరిధిలో ఉన్న వివిధ డివిజన్ లలో సమస్యలు చెత్తకుప్పల పేరుకుపోయాయని గత కార్పొరేటర్లు తాజా మాజీలు అయ్యారే తప్ప డివిజన్లను తాజాగా చేయలేదన్నారు. ప్రజలు ఇప్పటికైనా అర్థం చేసుకొని మోసపూరిత వాగ్దానాలిచ్చి ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ నాయకులను మూడు కార్పొరేషన్లలో ఉన్న ప్రజలు తరిమికొట్టాలని అన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.



**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మె ల్యే బీర్ల అయిలయ్య భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆల య అర్చకులు ప్రత్యేక ఆశీర్వచ నం అందజేయగా,ఆలయ అధికా రులు లడ్డు ప్రసాదం అందజేశారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతుల తో,ఆయురారోగ్యాలతో సుభిక్షం గా జీవించాలని ఆయన ఆకాం క్షించారు. రాష్ట్రంలో శాంతి,అభివృ ద్ధి మరింతవృద్ధి చెందాలనిస్వామి వారిని ప్రార్థించారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ అనురాగ్



**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన57 అర్జీలను స్వీకరించారు.



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను సంబంధిత అధికారులు పెం డింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్క రించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 35, జిల్లా గ్రామీణ అభివృద్ధి 8,ఉపాధి కల్ప న 2,మున్సిపాలిటీ 2,పంచాయ తీ 2,విద్య,ఆర్ అండ్ బి,ఇరిగేషన్ దేవాదాయ,ఆర్.టి.సి,చేనేత,నేష నల్ హైవే,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చా యని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి,జిల్లా గ్రామీణ అభివృ ద్ధి అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ కె డి కె వై యువసేన చలివేంద్రం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి.



**కూకట్ పల్లి న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 6.** కెపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ లో ఉన్న ఎస్ కె డి కె వై యువసేన చలివేంద్రం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటేపల్లి రంగ మోహన్ వారి సౌజన్యంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడిన రంగ మోహన్ సమాజ సేవ ప్రజలకు దగ్గరయ్యే ఓ మార్గం మాత్రమే కాదని, ఎండ తీవ్రత దృష్ట్యా బాటసారులెందరికో ఉపశమనం కల్గించిన తృప్తి మిగులుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి, తుమ్మల మోహన్ కుమార్, వెంకట్, వీరబాబు, అరవింద్ మరియు తదితరులు పాల్గొన్నారు.


## పెద్దమ్మ తండాలో గ్రీన్ హోమ్ భూముల గందరగోళం - 10% పంచాయతీకి రిజిస్ట్రేషన్ ఆదేశాలు.



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్06 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దమ్మ తండా గ్రామంలో గ్రీన్ హోమ్ వెంచర్కు సంబంధించిన భూముల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత నెల 23న నేనావత్ రూప్ సింగ్,బాబు కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా స్థాయి పంచాయతీ అధికారి (డి.ఎల్.పి.ఓ) స్పందించి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో సుమారు 80 ఎకరాల గ్రీన్ హోమ్ వెంచర్ భూమిలో 10 శాతం భాగం గ్రామపంచాయతీ పేరుతో ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ కాలేదని,ఆ భూములను విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై స్పందించిన డి.ఎల్.పి.ఓ,గ్రామపంచాయతీ తక్షణమే తీర్మానం చేసి ఆ 10 శాతం భూమిని గ్రామపంచాయతీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ రవి నాయక్, ఉపసర్పంచ్ కృష్ణా నాయక్,సీనియర్ నాయకులు కృష్ణ బాబు,రేడియా గబ్రు,మంగేష్,గోపాల్ లోగేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీకి చెందాల్సిన భూమి అన్యాక్రాంతం కాకుండా అధికారికంగా పంచాయతీ ఆధీనంలోకి రావడం గ్రామ అభివృద్ధికి శుభ సూచకమని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## అకస్మాత్తుగా మంటలు ఎగసిపడ టంతో ఫైర్ స్టేషన్ కు సమాచార మిచ్చి మంటలు అర్పిన 8వవార్డు కౌన్సిలర్.





**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**ఈరోజు భువనగిరి పురపాలక సంఘం ఎదురుగా ఖాళీ స్థలంలో ఉన్న పిచ్చిచెట్ల మధ్య అకస్మాత్తు గా ఒకేసారి మంటలు ఎగసిపడ టంతో స్థానిక 8వ వార్డు కౌన్సిలర్ షేక్ తహేరా బబ్లు సంఘటన స్థలా న్ని చేరుకొని ఫైర్ పోలీస్ స్టేషన్ కు సమాచారమిచ్చి ఫైర్ లారీ తో మంటలు అర్పించడం జరిగింది. ఎండాకాలం దుష్ట ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి ఖాళీ స్థలా లలో చెత్తాచెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలని ప్రజలను కోర డం జరిగింది. వెంటనే స్పందించిన భువనగిరి ఫైర్ పోలీస్ స్టేషన్ సి బ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## ప్రజావాణిలో 56 ఫిర్యాదులు -తక్షణ పరిష్కారానికి డిఆర్ఓ ఆదేశాలు

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్06 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 56 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి సంగీతకు వివరించి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ సంగీత మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం పరిశీలించి త్వరితగతిన పరిష్కారం అందించాలని సూచించారు. విభాగాల వారీగా చూస్తే రెవెన్యూ శాఖకు 9,ఇతర శాఖలకు 47 అర్జీలు అందాయి. మొత్తం 56 వినతులు నమోదు అయ్యాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ ఎన్నికలు రాష్ట్ర జనరల్ సెక్రటరీ,కంపెనీ ప్రెసిడెంట్ పదవులకు జె.శంకర్ నామినేషన్



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్06 ప్రతినిధి** ఈ.పద్మారావు కాపు:తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 18వ తేదీన జరగనున్న నేపథ్యంలో, కందుకూరు డివిజన్ మామిడిపల్లి ఏడిఈ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ జె.శంకర్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మరియు కంపెనీ ప్రెసిడెంట్ పదవులకు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జె. శంకర్ మాట్లాడుతూ,ఇంజనీర్స్ సంక్షేమం,హక్కుల పరిరక్షణ,సేవా నిబద్ధతతో కూడిన పాలన అందించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధి కోసం పారదర్శక విధానాలతో ముందుకు సాగుతానని,సహచర ఇంజనీర్స్ అందరి మద్దతు కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఇంజనీర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ,సంస్థను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు

## ప్రమాదకరంగాఉన్న డ్రైనేజి గుంత పై సొంత నిధులతో మ్యాన్ హోల్ వేయించిన కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్.

**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**22వ వార్డు పరిధిలోని నల్లగొండ చౌరస్తా, కటకం గోవర్ధన్ సార్ ఇంటివద్ద డ్రైనేజి పై మ్యాన్ హోల్ పెట్టకపోవడం వల్ల ప్రమాదకరంగా ఉందని పిల్లలు ఆడుకుంటూ అందులో పడే ప్రమాదం ఉందని స్థానికులు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించి సొంత నిధులతో మ్యాన్ హోల్ చేయించి దానిని మూసివేయడం జరిగింది. కౌన్సిలర్ స్పందించిన తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాలిగం శివ, సల్ల యాదగిరి, ఇటుకల మహేందర్, భూషపాక సంతోష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య భద్రత ర్యాలీలో పాల్గొన్న వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్.





**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**ఉదయం ఆరోగ్య భద్రత ర్యాలీలో మన భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంక టేశ్వర్లు పాల్గొన్నారు. వ్యాపారస్తులను మహిళా సంఘా ల నాయకులను ఉద్దేశించి మాట్లా డుతూ... కోటి రూపాయలుఉన్నా కూడా కొ న ఊపిరిని కొనలేం అనే నినాదం తో మనము ప్రజలను మహిళల ను చైతన్యంచేయాలని అన్నారు. ఆరోగ్యం భద్రత అనేది సామాజిక బాధ్యతగా ప్రతి మనిషి ఈ సమా జంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఆలోచన చేయాలని ఆరోగ్యం అంటే కేవలం వ్యక్తిగత విషయం కాదు.అది సామాజిక బాధ్యత.మన పట్టణం అభివృద్ధి చెందాలి అంటె రోడ్లు,భవనాలు,లైట్లు మా త్రమే సరిపోవుఆరోగ్యంగా ఉన్న ప్రజలే నిజమైన సంపద.కానీ మనం నిజంగా ఆదిశగావెళ్తు న్నామా వీధుల్లో చెత్త పేరుకుపో తే,కాలువలు మూసుకుపోతే,కలు షిత నీరు తాగితే,ఎంత పెద్దహాస్పి టల్ ఉన్నాఎంత మంచి డాక్టర్లు ఉన్నా మనఆరోగ్యాన్ని కాపాడ లేవు. అందుకే నేను ఈ రోజు గట్టిగాచెబుతున్నాను.శుభ్ర త లేని చోట ఆరోగ్యం ఉండదు.మన పట్ట ణాన్ని శుభ్రంగా ఉంచడం.ఎవరై నా ఒకరి పని కాదు.అదిప్రతిపౌరు డి బాధ్యత.మనంమారితే,మన పట్టణం మారుతుంది,మన పట్ట ణం మారితే,మన భవిష్యత్ మా రుతుంది,ఈరోజు నుంచి మనం నిర్ణయం తీసుకుందాం. చెత్తను ఎక్కడ పడి తే అక్కడ వేయం, ప్లా స్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం,శుభ్ర తను మన అలవాటుగా మార్చు కుందాం.ప్రతి కుటుంబం ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలి. ఇది కేవలం ర్యాలీ కాదు ఇది ఒక ఉద్యమం,ఇది ఒక బాధ్యత,ఇది ఒక సంకల్పం.ఈ కార్యక్రమంలో భువనగిరి ము న్సిపల్ అధికారులు,కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో పాత నేరస్తుడి అరెస్ట్.

**ఎల్బీనగర్, నాగోల్, ఏప్రిల్ 06,తేహెల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంట్లో చొరబడి నగలు, విలువైన వస్తువులు దొంగిలించిన ఓ పాత నేరస్తుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ వెల్లడించిన వివరాల ప్రకారరౌఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి సాయి నగర్ లలిత నగర్ కు చెందిన కొమ్మెర నవీన్ (20) అని యువకుడు నాగోల్‌లోని ఎకోపాలిట్ అపార్ట్‌మెంట్ నాల్గవ బ్లాక్, ఐదవ అంతస్తులో నివసిస్తున్న రమాకాంత్ కౌశిక్ ఇంట్లోకి కిటికీ గ్రిల్ తొలగించి



చొరబడ్డాడు. కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో మరో బెడ్‌రూమ్‌లోని కబోర్డ్‌లో ఉన్న రమాకాంత్ కౌశిక్ తల్లికి చెందిన సుమారు పదిన్నర తులాల బంగారు నగలు ఒక నెక్లెస్, రెండు లాంగ్ చైన్లు, ఒక బ్లాక్ బీడ్స్ చైన్, గాజులు, ఉంగరాల తో పాటు హెచ్ ల్యాప్‌టాప్‌ను దొంగిలించాడు. అలాగే ఒక యాక్టీవా బైక్‌ను కూడా అపహరించినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను వివిధ కోణాల్లో పరిశీలించి నిందితుడిని గుర్తించారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు.

దొంగిలించిన నగలు, ల్యాప్‌టాప్, యాక్టీవా బైక్‌ను స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడిపై నాగోల్, హయత్‌నగర్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లలో గతంలో కూడా కేసులు ఉన్నాయని, ఇటీవలే జైలు నుంచి విడుదలై మళ్లీ దొంగతనానికి పాల్పడినట్లు సీఐ తెలిపారు.కేసును చాకచక్యంగా ఛేదించిన డీఐ రుద్వీర్, డీఎస్ఐ నరసింహ, కానిస్టేబుళ్లు సుభాష్, సాయిష్, క్రైమ్ రైటర్ మౌనికలను సీఐ అభినందించారు.

## హైదరాబాద్‌లో లవ్ జిహాద్...

## హిందువుగా పేరు మార్చుకుని......



హైదరాబాద్ లో లవ్ జిహాద్ ముసుగులో జరిగిన ఒక దారుణమైన మోసం వెలుగులోకి వచ్చింది. కూకట్పల్లి, పంజాగుట్ట పోలీస్ స్టేషన్ల పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.నమ్మించి గొంతు కోయడమే కాకుండా, ఒక యువతి జీవితాన్ని సర్వనాశనం చేసిన నవాజ్ అనే వ్యక్తి దారుణాలు వింటుంటే ఒళ్లు గగుర్పొడుస్తోంది.నిందితుడు నవాజ్ తొలుత కూకట్పల్లి పరిధిలో ఒక ఇంటిని అద్దెకు తీసుకోవడానికి వచ్చి, అక్కడ నివసిస్తున్న ఒక యువతిపై కన్నేశాడు. ఆమెను తన వలలో వేసుకోవడానికి పక్కా స్కెచ్ వేశాడు. తాను ముస్లిం అని తెలిస్తే ఆమె దూరమవుతుందని భావించి, తాను హిందువుగా మారినట్లు నాటకమాడాడు. యువతికి నమ్మకం కలిగించేలా ప్రవర్తించి, ఆమెను ప్రేమ పేరుతో లోబరుచుకున్నాడు. ఈ క్రమంలోనే 2025 జూన్ నెలలో వీరిద్దరి వివాహం జరిగింది.వివాహం అనంతరం ఈ జంట కూకట్పల్లి నుండి పంజాగుట్టకు మకాం మార్చారు. అయితే, పెళ్లయిన మొదటి రోజు నుంచే ఆ యువతికి అసలైన నరకం మొదలైంది. పెళ్లి రోజు రాత్రి (ఫస్ట్ నైట్) నవాజ్ తన క్రూరత్వాన్ని ప్రదర్శించాడు. పార్టీ పేరుతో తన స్నేహితులను, సోదరులను ఇంటికి ఆహ్వానించాడు. బాధితురాలికి మత్తుమందు కలిపిన పానీయం ఇచ్చి, స్పృహ కోల్పోయిన తర్వాత ఆమెపై నవాజ్ స్నేహితులు, సోదరులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. తన భర్తే స్వయంగా ఈ ఘాతుకానికి ప్లాన్ చేశాడని తెలిసి ఆ యువతి తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది.

# రేడియల్ రోడ్-2 భూసేకరణపై గ్రామ సభలు విజయవంతం - మెరుగైన పరిహారం కోరుతున్న రైతులు

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్06 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:**

చేవెళ్ల డివిజన్‌లోని షాబాద్ మండలం పరిధిలో రేడియల్ రోడ్ఉ2 ప్రాజెక్ట్‌కు సంబంధించిన భూసేకరణ ప్రక్రియలో భాగంగా పునరావాస మరియు పునర్వ్యవస్థీకరణ (=&=) పథకం అమలు కోసం గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి గారు హాజరై సభలను విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంచన్‌పల్లి, ధర్మర్లపల్లి, పెద్దవేడు, హైతాబాద్, సోలిపేట గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించబడినాయి. భూములు కోల్పోతున్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడిన అదనపు కలెక్టర్, రేడియల్ రోడ్ఉ2 ప్రాజెక్ట్ వల్ల ప్రాంతీయ అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదల, ఉపాధి అవకాశాల పెరుగుదల వంటి ప్రయోజనాలను వివరించారు.

రైతులు ప్రాజెక్ట్‌కు సానుకూలంగా స్పందించినప్పటికీ, తమ భూములకు తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. మెరుగైన పరిహారం, పారదర్శక ప్రక్రియ, పునరావాస



సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి గారు రైతుల అభ్యర్థనలను గమనించి, ప్రభుత్వం నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ సభలు ప్రశాంతంగా, సమన్వయంతో సాగినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డి.జి.పి శివధర్ రెడ్డి,అడిషనల్ డి. జి.పి మహేష్ భగవత్.





**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**సోమవారం భువనగిరి పట్టణంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ లతో కలిసి రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి,అడిష నల్ డీజీపీ(లా & ఆర్డర్) మహేష్ భగవత్ భరోసా సెంటర్‌ను ప్రారం భించారు. అనంతరం డి.జి.పి జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పా టు చేసి మాట్లాడుతూ... పోలీస్ శాఖకు ప్రస్తుతం సైబర్ క్రైమ్స్,డ్రగ్స్ వంటి సవాళ్లు పెరు గుతున్న నేపథ్యంలో వాటిని సమ ర్థవంతంగా ఎదుర్కోవడంలో పోలీ స్ అధికారులు ముందుండాలని సూచించారు.ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణలో మరింత క ట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల ని ఆదేశించారు.తదుపరి జిల్లా పోలీస్ శాఖకు సం బంధించిన జిల్లా పోలీస్ కార్యాల యాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విజృంభిస్తున్నా దోమలపై యుద్ధం.





**గుఱ్ఱపుడెక్క ఆకులు తొలగించిన అనంతరం చెరువుని పరిశీలించిన -- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.**

**ఎల్.బి.నగర్,నాగోల్,ఏప్రిల్ 06,తేహెల్కాప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ,పలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్న నేపథ్యంలో ప్రజల పక్షాన నేనున్నానని మన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దోమలపై యుద్ధం కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో ఈ రోజు ఉదయం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్థానిక భారస నాయకులచే కలిసి నాగోల్ చెరువును పరిశీలించడం జరిగింది.అట్టి చెరువులో గతంలో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకును పూర్తి స్థాయిలో తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి కి చుట్టుపక్కల కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 13వ తేదీన నియోజకవర్గ పరిధిలోని మాన్సూరాబాద్ డివిజన్‌లోని పెద్ద చెరువు,హయత్‌నగర్ డివిజన్‌లోని కుమ్మరికుంట చెరువు,నాగోల్ చెరువుల్లో పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకును పరిశీలించడం జరిగింది అని అక్కడ ఉన్న వాకర్లు ఇక్కడికి వాకింగ్‌కు రావాలంటే దోమల వల్ల ఎక్కడ విషజ్వరాలు వస్తాయో అని భయపడుతున్నామని తెలిపారు.దోమల ప్రభావం వల్ల చాలామంది ఉదయం మరియు సాయంత్రం పూట వాకింగ్‌కు రావడానికి జంకుతున్నారని చెప్పారు.అలాగే ఇళ్లలో ఉన్న చిన్నా పెద్దలు రోగాల బారిన పడుతున్నామని వాపోయారు.వెంటనే సుధీర్ రెడ్డి అధికారులచే మాట్లాడి చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకును తొలగించి దోమల నుండి ప్రజలకు విముక్తి కలిగించాలని కోరిన నేపథ్యంలో పనులు ప్రారంభం చేయడం జరిగింది అని తెలిపారు.గత భారస ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో,ముందుచూపుతో ఆలోచించి నియోజకవర్గ పరిధిలోని చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకు పేరుకుపోకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.కాలనీవాసుల సౌలభ్యం కోసం దోమల నివారణకు డ్రోన్ల సహాయంతో ప్రయోగాత్మక పరీక్షలు నిర్వహించి సఫలీకృతం చేశామని చెప్పారు.అలాగే చెరువుల్లో దోమల వల్ల ఉత్పన్నమయ్యే లార్వాను అరికట్టడానికి వందలాది గంబూజియా జాతికి చెందిన చేప పిల్లలను వదిలి లార్వాను నిర్మూలించామని తెలిపారు.డ్రోన్ పరిజ్ఞానం ద్వారా చెరువు మధ్యలోకి వెళ్లలేని ప్రాంతాల్లో కూడా మందులు పిచికారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఇప్పటికయినా ఇట్టి ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సమస్యలపై మరింత దృష్టి సారించాలని కోరారు.అలాగే కాలనీలలో ఫాగింగ్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నా పిలుపుతో పలువురు భారస నాయకులు తమ సొంత నిధులతో ఫాగింగ్ యంత్రాలను కొనుగోలు చేసి స్ప్రే చేయిస్తున్నారు.ఇప్పటికీ రాత్రిపూట నిరవధికంగా ఫాగింగ్ కొనసాగుతోంది.కావున ప్రభుత్వం కూడా మరిన్ని ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసి దోమల బెడద నుంచి ప్రజలను కాపాడాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజారెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చిరంజీవి,చెరుకు ప్రశాంత్ గౌడ్,సీతారాములు, పోచంపల్లి రాజేందర్ రెడ్డి,గుత్తా భాస్కర్ రెడ్డి,నువ్వుల బండ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళి మోహన్ గౌడ్ మరియు చుట్టుపక్కల బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**ఎల్బీనగర్,నాగోల్, ఏప్రిల్ 06,తెహెల్కాప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగోల్ డివిజన్ బిజెపి పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ బలోపేతానికి అందరూ ఏకమై ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, వార్డు ఇంచార్జీలు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹13,85,000 | ₹15,08,100 |
| ముంబయి | ₹13,81,000 | ₹15,06,600 |
| న్యూఢిల్లీ | ₹13,82,500 | ₹15,08,100 |



# వ్యాపారం

## భయం గుప్పిట్లోనే.. గల్ఫ్ యుద్ధం, ఆర్బీఐ ద్రవ్యసమీక్ష కీలకం




పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరిగాయి. ఓవైపు యుద్ధానికి స్వల్ప విరామం ఇస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినా.. ఇరాన్ మాత్రం తగ్గేదేలే అంటోంది. పొరుగు దేశాలపై దాడుల్ని తీవ్రతరం చేసింది. దీంతో మిడిల్ ఈస్ట్ అగ్ని గుండంగా మారింది. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే.. గత వారం బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 263.67 పాయిం ట్లు లేదా 0.35 శాతం క్షీణించి 73,319.55 దగ్గర స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 106.50 పాయింట్లు లేదా 0.47 శాతం పతనమై 22,713.10 వద్ద ముగిసింది. అయితే రెండు రోజులు సెలవులు కావడం, సోమవారం భారీ నష్టాలను బుధ, గురువారాల్లోని లాభాలు కాస్త భర్తీ చేయడం కలిసొచ్చిందనే చెప్పాలి. ఈ నేపథ్యంలో ఈ వారం కూడా ఒడిదుడుకులకు వీలుందనే మెజారిటీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్ దెబ్బకు గల్ఫ్ దేశాల్లో చమురు ఉత్పత్తి సాధారణ స్థితికి రాకుండా పోతున్నది మరి. ఇదిలావుంటే ఈ వారం ట్రేడింగ్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వైమాసిక ద్రవ్య విధాన పరపతి సమీక్ష కూడా ప్రభావితం చేయనున్నది.

దవ్యోల్బణం పెరుగుతుందన్న అంచనాల నడుమ కీలక వడ్డీరేట్లపై సెంట్రల్ బ్యాంక్ ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న టెన్షన్ నెలకొన్నది. వడ్డీరేట్ల పెంపు సెల్లింగ్ ప్రెషర్‌కు దారితీస్తుందని చెప్పవచ్చు. పెంచకపోతే కొంతలోకొంత ఊరటగా భావించవచ్చు. వార్ అప్‌డేట్స్ కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేస్తాయి. మొత్తానికి మదుపరులు ఆచితూచి అడుగులు వేసే వీలున్నది. ఇక చమురు-గ్యాస్, మెటల్, ఆటో, రిటైల్ రంగ షేర్లు పెట్టుబడుల ఉపసంహరణకు గురికావచ్చన్న అంచనాలున్నాయి. బ్యాంకింగ్, రియల్టీ షేర్లూ ఆటుపోట్లకు లోనుకావచ్చు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలూ కీలకమే.

మరోవైపు గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులూ ప్రధానమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కొనసాగితే నిఫ్టీకి 22,500 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,300 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 22,900-23,200 పాయింట్ల స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

### నష్టాల్లో ప్రారంభమై లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

## 787 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్



భారత స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఉదయం ట్రేడింగ్ నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ, మధ్యాహ్నం నుంచి లాభాలబాటపట్టాయి. ట్రేడింగ్ ముగిసేసరికి సెన్సెక్స్ 787 పాయింట్ల లాభంతో ముగిసింది. ఉదయం సెన్సెక్స్ 73,477.53 పాయింట్ల వద్ద స్వల్ప నష్టంతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో మరింత నష్టపోయి 72,728.66 పాయింట్ల కనిష్ట స్థాయికి చేరింది. ఇదే సమయంలో ఇరాన్-అమెరికా మధ్య కాల్పులు విరమణ అంశంలో ప్రకటన వెలువడటం మార్కెట్ వర్గాలకు కలిసొచ్చింది. మార్కెట్ లాభాలబాట పట్టింది.

ఒక దశలో సెన్సెక్స్ 74,207.46 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. చివరకు 787.30 పాయింట్ల (1.07 శాతం) లాభంతో 74,106.85 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 255.15 పాయింట్ల (1.12 శాతం) లాభంతో 22,968.25 పాయింట్ల వద్ద ముగిసింది. లాభాల కారణంగా ఇన్వెస్టర్ల సందప ఒక్క రోజే ఏకంగా రూ.5 లక్షల కోట్లు పెరిగింది. దీంతో భారతీయ మార్కెట్ల విలువ రూ.427 లక్షల కోట్లకు చేరుకుంది. ఈ రోజు కన్స్యూమర్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ షేర్లు దూసుకెళ్లగా, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ షేర్లు మాత్రం భారీగా నష్టపోయాయి. ఇక, డాలర్‌తో రూపాయి మారకం విలువ స్వల్పంగా బలపడి 93.05గా ఉంది.

అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 108 డాలర్లకు చేరింది. అలాగే, బంగారం ఔన్స్ 4689 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ రోజు సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్, ఎల్అండ్ టీ, అల్ట్రా టెక్ సిమెంట్, టైటాన్ సంస్థలు లాభాల్లో ముగిశాయి. మార్కెట్ పుంజుకోవడానికి ప్రధాన కారణం.. ఇరాన్, అమెరికా మధ్య కాల్పుల విరమణ ప్రతిపాదనలో ముందడుగు పడటమే. ఇరు దేశాలకు చెందిన ప్రతిపాదనలు రెండు వైపులా చేరాయి. ఈ పరిణామంతో క్రూడాయిల్ ధర తగ్గింది. రూపాయి విలువ బలపడింది.

# క్రీడలు

### కోల్‌కతా ఇన్నింగ్స్‌కు వర్షం అంతరాయం..

## ఆట నిలిచేసరికి స్కోర్..!



సొంత మైదానంలో విజయంతో బోణీ కొట్టాలనుకున్న కోల్‌కతా నైట్ రైడర్స్ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లేలా ఉన్నాడు. ఇన్నింగ్స్ నాలుగో (3.4) ఓవర్‌లోనే వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. వాతావరణ శాఖ చెప్పినట్టే ఇన్నింగ్స్ మధ్యలో వాన అందుకోగా ఇరుజట్ల ఆటగాళ్లు డగౌట్‌కు పరుగులు తీశారు. మైదానం సిబ్బంది పరుగున వచ్చి పిచ్‌ను, ఔట్ ఫీల్డ్‌ను కవర్లతో కప్పేశారు. అప్పటికి కోల్‌కతా వికెట్ నష్టానికి 25 పరుగులు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న కోల్‌కతా నైట్ రైడర్స్ అంచనా తప్పింది. శుభారంభంతో భారీ స్కోర్ చేయాలనుకున్న ఆ జట్టును ఆదిలోనే పంజాబ్ కింగ్స్ పేసర్ గ్జావియర్ బార్ట్‌లెట్() కష్టాల్లో పడేశాడు. తన మొదటి ఓవర్లోనే రెండు వికెట్లతో కోల్‌కతాను దెబ్బకొట్టాడు. ఆది నుంచి తడబడుతున్న ఫిన్ అలెన్(6)ను ఐదో బంతికి వెనక్కి పంపిన బార్ట్‌లెట్ చివరి బంతికి మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ కామెరూన్ గ్రీన్(4)ను ఔట్ చేశాడు. 16 పరుగులకే రెండు బిగ్ వికెట్లు పడిన వేళ అజింక్యా రహానే(8 నాటౌట్), అంగ్‌క్రిష్ రఘువంశీ(7 నాటౌట్)లు ఆచితూచి ఆడారు. 3.4 ఓవర్ వద్ద వర్షం పడే సమయానికి కోల్‌కతా స్కోర్.. 25/1.

### ఆరెంజ్ క్యాప్ రేసులో ఇంప్యాక్ట్ సబ్.. పర్పుల్ క్యాప్ పోటీలో

## దూసుకెళ్తున్న బిష్ణోయ్..!



పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్ భారీ స్కోర్లు, ఉత్కంఠ పోరాటాలతో అలరిస్తోంది. దుమ్మురేపుతున్న కొందరు ఆరెంజ్ క్యాప్కో సం పోటీపడుతున్నారు. ప్రతిసారి రేసులో ఉండే విరాట్ కోహ్లీ, జోస్ బట్లర్ వంటి స్టార్లు వెనకబడగా.. యువకెరటం సమీర్ రిజ్వీ శరవేగంగా దూసుకెళ్తున్నాడు. హెన్రిచ్ క్లాసెన్(సన్‌రైజర్స్ హైదరాబాద్) రెండో స్థానంలో నిలవగా.. రోహిత్ శర్మ(ముంబై ఇండియన్స్), దేవ్‌దత్ పడిక్కల్ (ఆర్సీబీ), కూపర్ కొన్నొల్లీ(పంజాబ్ కింగ్స్)లు టాప్-5లో చోటు దక్కించుకున్నారు.

పర్పుల్ క్యాప్ విషయానికొస్తే.. రవి బిష్ణోయ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.. ఐపీఎల్‌లో దంచికొట్టినోళ్లదే ఆరెంజ్ క్యాప్. అత్యధిక పరుగులతో ఈ క్యాప్‌ను దక్కించుకున్న ఆటగాళ్ల జాబితాలో ఈసారి సమీర్ రిజ్వీ పేరు చేరేలా ఉంది. మీరుట్‌కు చెందిన ఈ కుర్రాడు పంతొమ్మిదో సీజన్‌లో ఇంప్యాక్ట్ సబ్‌గా చెలరేగిపోతున్నాడు. నిరుడు చెన్నై సూపర్ కింగ్స్ తరఫున పెద్దగా రాణించిన ఈ చిచ్చరపిడుగు.. ఈ దఫా ఢిల్లీ క్యాపిటల్స్ ట్రంప్ కార్డ్‌గా అవతరించాడు.

తొలి పోరులో అర్ధ శతకం.. రెండో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై 97 రన్స్ కొట్టి ఢిల్లీని గెలిపించిన సమీర్ 160 పరుగులతో టాప్‌లో ఉన్నాడు.

ఈ సీజన్ టాప్ స్కోరర్ల జాబితాలో హెన్రిచ్ క్లాసెన్ రెండో స్థానంలో ఉన్నాడు. 147.96 స్ట్రయిక్ రేటు, రెండు హాఫ్ సెంచరీలతో కలిపి 145 పరుగులు సాధించాడీ హిట్టర్. ముంబై మాజీ సారథి రోహిత్ శర్మ 113 పరుగులతో మూడో ప్లేస్‌లో నిలవగా..

ఆర్సీబీ సంచలనం దేవ్‌దత్ పడిక్కల్ (111 పరుగులు) నాలుగు, పంజాబ్ కింగ్స్ విదేశీ స్టార్ కూపర్ కొన్నొల్లీ(108 పరుగులు) ఐదో స్థానాల్లో కొనసాగుతున్నారు. ప్రతి సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ రేసులో ఉండే విరాట్ కోహ్లీ 97 పరుగులతో ఎనిమిదో స్థానంలో నిలిచాడు. ఆశ్చర్యంగా.. 202.04 స్ట్రయిక్ రేటుతో 99 పరుగులు చేసిన టెస్టు స్పెషలిస్ట్ సర్ఫరాజ్ ఖాన్ ఏడో స్థానంలో కొనసాగుతున్నాడు.

**పర్పుల్ క్యాప్ రేసులో..**

అత్యధిక వికెట్ల వీరులు అందుకునే పర్పుల్ క్యాప్ రేసులో భారత కుర్రాడు రవి బిష్ణోయ్ ముందంజలో ఉన్నాడు. రాజస్థాన్ రాయల్స్ విజయాల్లో కీలకం అవుతున్న ఈ లెగ్ స్పిన్నర్ రెండు మ్యాచుల్లో 11.40 సగటుతో 5 వికెట్లు పడగొట్టాడు.

పంజాబ్ కింగ్స్ పేస్ అస్త్రం విజయ్‌కుమార్ వైశాక్, పవర్ ప్లేలో వికెట్ల వేటతో ఆర్సీబీ తురుపుముక్కగా మారిన జాకబ్ డఫ్ఫీలు సైతం ఐదేసి వికెట్లు తీశారు. కానీ, వీరి సగటు 14కు పైనే ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ యువ పేసర్ అన్షుల్ కంబోజ్(5 వికెట్లు) టి.నటరాజన్(4 వికెట్లు) నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు.

# జపాన్‌లో రష్మిక మందన్నా రేర్ రికార్డు!



అదృష్టం అంటే రష్మిక. రష్మిక అంటే అదృష్టం. అన్నట్లు ఆమె కెరీర్ లో ఎలా ఎదిగారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. అదృష్టంతో పాటు ప్రతిభ కూడా తోడవ్వడంతో భారతీయ చలన చిత్ర పరిశ్రమలో అమ్మడు వేగంగా ఎదిగింది. ఈ నేపథ్యంలో తాజాగా రష్మిక మందన్నా కీర్తి కిరీటంలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం చేరింది. జపాన్ రాజధాని టోక్యోలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే క్రంచీ రోల్ అనిమే అవార్డ్స్ 2026 వేడుకకు అమ్మడిని ప్రెజెంటర్‌గా ఆహ్వానం అందుకున్నారు. ఈ వేదికపై వరుసగా రెండోసారి అవార్డులను అందజేయనున్న తొలి భారతీయ నటిగా రష్మిక సరికొత్త రికార్డును సృష్టించింది. 2024లో జరిగిన వేడుకలో రష్మిక తొలిసారి పాల్గొని ఆశ్చర్యపరిచారు. తాజాగా మరోసారి మే లో జరగబోయే 10వ వార్షికోత్సవ వేడుకకు కూడా ఆమెను ప్రెజెంటర్‌గా ఎంపిక చేయడం విశేషం. ఇది ఆమె గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. రష్మికకు వ్యక్తిగతంగా కూడా అనిమేని ఎంతో గౌరవిస్తారు. ఆమె చిన్నప్పటి నుండి జపనీస్ యానిమేషన్ చిత్రాలను, సిరీస్‌లను ఎంతో ఆసక్తిగా చూసేవారు. తనకు ఇష్టమైన రంగంలోనే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల రష్మిక హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వేడుక ద్వారా ఆమె హాలీవుడ్ , జపనీస్ సినీ దిగ్గజాలతో వేదికను పంచుకోనున్నారు. రష్మిక సినిమాలకే పరిమితం కాకుండా అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరించడం, ఇలాంటి గ్లోబల్ ఈవెంట్లలో పాల్గొంటూ రష్మిక తన పరిధిని విస్తరించుకుంటున్నారు. దక్షిణాది నుండి బాలీవుడ్ వరకు తన నటనతో మెప్పించిన రష్మిక అంతర్జాతీయ వేదికలపై భారతీయ సినిమా ఖ్యాతిని చాటుతున్నారు. జపాన్ వంటి దేశాల్లో కూడా ఆమెకు ఉన్న ఫాలోయింగ్ ఈ ఆహ్వానంతో మరోసారి రుజువైంది. రష్మిక సినిమాల విషయానికి వస్తే? ప్రస్తుతం చేతినిండా భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. విజయ్ దేవరకొండతో రణబాలి, లేడీ ఓరియెంటెడ్ చిత్రం మైసాలో నటిస్తోంది. బాలీవుడ్ లో కాక్ టెయిల్ 2 లోనూ నటిస్తోంది.

# లేడీ బాస్ ఈజ్ బ్యాక్.. మిసెస్ పర్ఫెక్ట్ అంటున్న అలియా..



బాలీవుడ్ స్టార్ బ్యూటీ అలియా భట్ అంటేనే క్యూట్‌నెస్ మరియు అద్భుతమైన నటనకు కేరాఫ్ అడ్రస్. పెళ్లయ్యాక, తల్లి అయ్యాక కూడా తన ఫిట్‌నెస్‌తో అందరినీ ఆశ్చర్యపరిచే అలియా, తాజాగా ముంబైలో జరిగిన ఒక ఈవెంట్‌లో తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసింది. ఎప్పుడూ పక్కింటి అమ్మాయిలా కనిపించే అలియా, ఈసారి పక్కా 'లేడీ బాస్' అవతారమెత్తి తన 'బాస్ ఎనర్జీ'తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఆమె లేటెస్ట్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం.. ఈ కార్యక్రమానికి ఆమె కేవలం అతిథిగా మాత్రమే కాకుండా, హోస్ట్‌గా కూడా వ్యవహరించడం విశేషం. సాధారణంగా ఇలాంటి ఈవెంట్లకు హీరోయిన్లు భారీ డిజైనర్ చీరలు లేదా గౌన్లు ధరిస్తుంటారు. కానీ, అలియా మాత్రం అందరి రూటుకు భిన్నంగా ఒక పవర్‌ఫుల్ బ్లాక్ టక్సీడో సూట్‌లో మెరిసి, అందరి దృష్టినీ తనవైపు తిప్పుకున్నారు. గౌరవ్ గుప్తా డిజైన్‌లో 'బాస్' లుక్: ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా రూపొందించిన కస్టమ్ త్రీ-పీస్ టక్సీడోలో అలియా చాలా పవర్‌ఫుల్‌గా కనిపించారు. స్ట్రక్చర్డ్ బ్లేజర్, తెల్లటి షర్ట్, మరియు స్కిన్నీ బ్లాక్ టై ధరించి పూర్తి 'ఆండ్రోజనస్' స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీనికి తోడు ఆమె టైపై ఉన్న డైమండ్ హెక్సాగన్ టై ల్యాపెల్ ఆమె లుక్‌కు మరింత రాయల్ టచ్ ఇచ్చింది. ఇక ఈ డ్రెస్‌లో ఆమె నడుచుకుంటూ వస్తుంటే నిజమైన లేడీ బాస్ వస్తోందా అన్నట్టుగా ఉందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. గతంలో ఆమెను చూస్తే ఒక అమాయకమైన పక్కింటి అమ్మాయి గుర్తుకు వచ్చేది. కానీ, ఇప్పుడు తన ఫ్యాషన్ సెన్స్‌తో తను ఎంత పరిణతి చెందిందో నిరూపిస్తోంది. ముఖ్యంగా ఇలాంటి కఠినమైన సూట్లను ధరించడం ద్వారా, మహిళలు కూడా ఏ రంగంలోనైనా, ఏ లుక్‌లోనైనా పవర్‌ఫుల్‌గా కనిపించగలరని ఆమె చాటిచెప్పారు. ఆమె కాన్ఫిడెన్స్ ఆ డ్రెస్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది.


అలియా కొత్త లుక్ ఫొటోలు బయటకు రాగానే నెటిజన్లు ఆమెను 'మిసెస్ పర్ఫెక్ట్' అంటూ ఆకాశానికెత్తుతున్నారు. రాహా పుట్టిన తర్వాత కూడా ఆమె తన ఫిజిక్‌ను అంత పర్ఫెక్ట్‌గా ఎలా మెయింటైన్ చేస్తోందని ఆశ్చర్యపోతున్నారు. ఇక అటు సినిమాలు, ఇటు ఫ్యాషన్ ఈవెంట్లతో బిజీగా ఉంటూనే తన వ్యక్తిగత జీవితాన్ని కూడా చక్కగా బ్యాలెన్స్ చేస్తోంది. ఈ వేడుకలో అలియా చూపించిన 'బాస్ ఎనర్జీ' ఇప్పుడు యువతకు మరియు ఫ్యాషన్ ప్రియులకు ఒక కొత్త ఇన్స్పిరేషన్‌గా నిలుస్తోంది. ఇక అలియా భట్ అంటే కేవలం గ్లామర్ మాత్రమే కాదు, ఏదైనా సాధించగలననే నమ్మకం అని ఆమె మరోసారి నిరూపించారు. ఇక గౌరవ్ గుప్తా డిజైన్ చేసిన ఈ బ్లాక్ సూట్ అలియా కెరీర్‌లోనే వన్ ఆఫ్ ది బెస్ట్ ఫ్యాషన్ మూమెంట్స్ అని చెప్పవచ్చు. నటనలో ఇప్పటికే ఎన్నో అవార్డులు అందుకున్న ఈ 'మిసెస్ పర్ఫెక్ట్', భవిష్యత్తులో మరిన్ని విభిన్నమైన లుక్స్‌తో మనల్ని సర్ప్రైజ్ చేస్తూనే ఉంటుందని ఆశిద్దాం.

# ఈసారి పూర్తిగా కొత్తగా కనిపిస్తా



పాన్-ఇండియా స్థాయిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మరోసారి ఛాలెంజింగ్ పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. యాక్షన్, రొమాన్స్, ఎమోషన్‌ల మేళవింపుగా తెరకెక్కుతున్న డెకాయిట్ సినిమాలో ఆమె పోషించిన సరస్వతి రోల్ తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిపోతుందని ఆమె చాలా ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రిస్కీ యాక్షన్ స్టంట్స్ చేయడం ఈ సినిమాకు హైలైట్‌గా మారనుందని ఆమె చెప్పడం ఆసక్తిని పెంచుతోంది. అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్, పాటలు సినిమాపై భారీ అంచనాలను సృష్టించగా, ఏప్రిల్ 10న డెకాయిట్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఛాలెంజింగ్ క్యారెక్టర్లు చేయడం ఇష్టం ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన మృణాల్ పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. డెకాయిట్‌లో చేసిన సరస్వతి పాత్ర చాలా కాంప్లెక్స్ అని, కానీ మేకర్స్ దాన్ని యాక్టర్‌కు సులభంగా అర్థమయ్యేలా రూపొందించారని, ఛాలెంజింగ్ పాత్రలు చేయడమంటే తనకెప్పుడూ ఇష్టమేనని, ఈ క్యారెక్టర్ తనకు మంచి సంతృప్తినిచ్చినట్టు ఆమె తెలిపారు. రిస్కీ స్టంట్స్ చేశా ఈ సినిమాలో కొన్ని రిస్కీ కొన్ని రిస్కీ స్టంట్స్ చేశానని, ఛేజింగ్ సీన్స్, డ్రైవింగ్ సీన్స్ ను చాలా ఎంజాయ్ చేశానని, ముఖ్యంగా హ్యాండ్ బ్రేక్ లేని అంబులెన్స్ ను డ్రైవ్ చేసే సీక్వెన్స్ చాలా థ్రిల్లింగ్‌గా అనిపించిందని చెప్పారు. ఈ సందర్భంగా తెలుగు ప్రేక్షకులతో తన అనుబంధాన్ని కూడా మృణాల్ గుర్తు చేసుకున్నారు. సీతారామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ సినిమాలతో తనను తెలుగు అమ్మాయిలా అంగీకరించారని, ఆడియన్స్ ప్రేమాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేనని, సరస్వతి పాత్ర కూడా అందరికీ తప్పక నచ్చుతుందని నమ్ముతున్నట్టు ఆమె చెప్పారు. శేష్ కెరీర్లో బెస్ట్ ఫిల్మ్ హీరో శేష్ స్వయంకృషితో ఎదిగిన స్టార్ అని, సినిమాపై ఆయనకు ఉన్న ప్యాషన్ అద్భుతమని, ఈ సినిమా ఆయన కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్స్‌లో ఒకటిగా నిలుస్తుందని మృణాల్ ప్రశంసించారు. అలాగే ప్రకాష్ రాజ్, అనురాగ్ కశ్యప్‌లతో కలిసి పనిచేయడం మంచి అనుభవంగా అభివర్ణించారు. అనురాగ్ తో కలిసి తెలుగు డైలాగ్స్ నేర్చుకోవడం డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్ అని మృణాల్ చెప్పారు. ఇప్పటికే పలు పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో నటించిన మృణాల్ డెకాయిట్ కోసం ఒకేసారి రెండు భాషల్లో నటించడం ఛాలెంజింగ్ గా ఉందని, దాన్నుంచి చాలా నేర్చుకున్నట్టు ఆమె చెప్పారు. డైరెక్టర్ షానియల్ డియో అద్భుతమైన డైరెక్టర్ అని, ఈ సినిమా విజువల్స్ హాలీవుడ్ రేంజ్ లో ఉంటాయని, డైరెక్టర్, కెమెరామెన్, ఎడిటర్ టీమ్ వర్క్ అంతా అద్భుతంగా ఉందని చెప్పిన మృణాల్, ఈ సినిమా ఒక డిఫరెంట్ లవ్ స్టోరీ అని చెప్పారు. నిర్మాత సుప్రియ చాలా గొప్ప నిర్మాత అని, నటీనటుల ఆరోగ్యం గురించి ఆమె ఎంతో కేర్ తీసుకుంటారని, తనకు జ్వరం రావడంతో షూటింగ్ ను రెండ్రోజుల పాటూ హోల్డ్ చేశారని గుర్తు చేసుకున్నారు.

# చరణ్ 'పెద్ది'.. ఇప్పుడు ఫ్యాన్స్ భయం అదేనా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం పెద్ది విడుదలపై గత కొన్ని రోజులుగా రకరకాల వార్తలు వస్తున్నాయి. అయితే సినిమా మళ్లీ వాయిదా పడుతుందనే వార్తలకు రామ్ చరణ్ రీసెంట్ గా ఫుల్ స్టాప్ పెట్టారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారం, ఏప్రిల్ 30న పెద్ది ప్రేక్షకుల ముందుకు రానుందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన రాకాస సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో ఆ విషయంపై క్లారిటీ ఇచ్చారు. అయితే సినిమాకు సంబంధించిన షూటింగ్ పూర్తయిందా లేదా అనే సందేహాలు కూడా సోషల్ మీడియాలో వినిపించాయి. ఇంకా దాదాపు 20 రోజుల షూటింగ్ మిగిలి ఉందని, ఒక ఐటెం సాంగ్ కూడా చిత్రీకరించాల్సి ఉందని ప్రచారం జరిగింది. దీనికి తోడు హనుమాన్ జయంతి సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ లో రిలీజ్ డేట్ ప్రస్తావించకపోవడం ఆ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. మిగిలిన భాగాన్ని వారం రోజుల్లో పూర్తి చేయడంతో పాటు ఐటెం సాంగ్ చిత్రీకరణ త్వరగా ముగించేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా పూర్తి చేసి, సమయానికి సినిమా విడుదల చేయాలన్నది టీమ్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అలా సినిమా విడుదల తేదీపై స్పష్టత వచ్చినప్పటికీ, ఇప్పుడు కొత్తగా సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ పనితీరుపై చర్చ మొదలైంది. పెద్ది చిత్రానికి ఆయన సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన పాటలు మంచి స్పందనను దక్కించుకున్నాయి. అయితే పూర్తి స్థాయి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పనులు ఇంకా పూర్తి కాలేదనే వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అంతే కాదు.. ఇప్పటికే చిత్రీకరించిన కొన్ని కీలక సన్నివేశాలకు కూడా ఇంకా బీజీఎం కంపోజ్ చేయాల్సి ఉందని టాక్ వినిపిస్తోంది. దీంతో నిర్ణయించిన సమయానికి రెహమాన్ తన పనిని పూర్తి చేస్తారా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది. గతంలో కూడా ఆయన ప్రాజెక్టుల విషయంలో ఆలస్యం జరిగిన సందర్భాలు ఉండటంతో, అభిమానుల్లో కొంత ఆందోళన కనిపిస్తోంది.

# ధృవ్ ఇన్నాళ్లూ వెయిట్ చేసింది అందుకేనా?



చియాన్ విక్రమ్ కొడుకు ధృవ్ విక్రమ్ టాలీవుడ్ ఎంట్రీపై ఆసక్తికరమైన చర్చ మొదలైంది. తమిళంలో ఇప్పటికే తనదైన గుర్తింపు తెచ్చుకుంటున్న ధృవ్, ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నాడనే వార్త ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను చేతిలోకి తీసుకోవడం దీనికి మరింత ప్రాధాన్యం తీసుకొచ్చింది. ద్విభాషా చిత్రంగా తెరకెక్కనున్న ఈ సినిమా ద్వారా ధృవ్ విక్రమ్ టాలీవుడ్‌లో అడుగుపెట్టడం ఒక కీలక పరిణామంగా భావిస్తున్నారు. టాలీవుడ్ లో ధృవ్ డెబ్యూ కేవలం మరో హీరో పరిచయం మాత్రమే కాదు, ఒక లెగసీ కొనసాగింపుగా కూడా చూడొచ్చు. విభిన్న పాత్రలతో దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించిన విక్రమ్ కొడుకుగా ధృవ్ పై మామూలుగానే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. విక్రమ్ వారసుడిగా ధృవ్ ఎలా నిలబడతాడో చూడాలని అతని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక మైత్రి మూవీ మేకర్స్ గతంలో కొత్త కాన్సెప్ట్స్, పాన్-ఇండియా ప్రాజెక్ట్స్‌తో మంచి ట్రాక్ రికార్డ్‌ను సంపాదించింది. ఇప్పుడు ధృవ్‌ను తెలుగు మార్కెట్‌లో లాంచ్ చేయడం వెనుక కూడా ఒక స్పష్టమైన వ్యూహం కనిపిస్తోంది. తెలుగు- తమిళ భాషల్లో ఒకేసారి సినిమా చేయడం ద్వారా రెండు మార్కెట్లను టార్గెట్ చేయడం ఈ బ్యానర్ ప్లానింగ్‌లో భాగమని చెప్పవచ్చు.క్వాలిటీకి ప్రధాన్యమిస్తున్న ధృవ్ ధృవ్ విక్రమ్ కెరీర్‌ను పరిశీలిస్తే, అతను వేగంగా సినిమాలు చేయడం కంటే, సెలెక్టివ్‌గా కథలను ఎంచుకుంటున్నాడనే విషయం స్పష్టంగా తెలుస్తోంది. క్వాలిటీకి ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి సినిమా తన కెరీర్‌కు మరింత విలువను తీసుకురావాలనే దృక్పథంతో ముందుకు సాగుతున్నాడు. ఈ కారణంతోనే గతంలో పలువురు తెలుగు దర్శకులు కథలు చెప్పినా, అవి ఫైనల్ కాలేకపోయినట్టు సమాచారం. ఇదిలా ఉంటే, గతంలో మిస్ అయిన తెలుగు ప్రాజెక్ట్స్ కూడా ఇప్పుడు చర్చకు వస్తున్నాయి. వివిధ దర్శకులతో చర్చలు జరిగినప్పటికీ, సరైన స్క్రిప్ట్ దొరకకపోవడం వల్లే అవి ఆగిపోయాయని ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే ఇప్పుడు మైత్రి బ్యానర్‌తో ఫైనల్ అయిన ఈ ప్రాజెక్ట్, ధృవ్‌కు సరైన ప్లాట్‌ఫామ్‌గా మారే అవకాశముంది. విక్రమ్ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ ఈ సినిమా ద్విభాషా రూపంలో తెరకెక్కనుండటం కూడా ప్రత్యేకత. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో పాన్ సౌత్ ట్రెండ్ బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో, ఒకేసారి రెండు మార్కెట్లను టార్గెట్ చేయడం నిర్మాతల వ్యూహంలో కీలకంగా మారింది. ఈ క్రమంలో ధృవ్ సినిమా కూడా అదే దారిలో నడవనుంది. ఇక కెరీర్ పరంగా ఇది ధృవ్ విక్రమ్‌కు ఒక టర్నింగ్ పాయింట్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. టాలీవుడ్ మార్కెట్‌లో మంచి స్థానం సంపాదించగలిగితే, అతని భవిష్యత్ ప్రాజెక్ట్స్‌కు మరింత విలువ పెరుగుతుంది. ప్రత్యేకంగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం కూడా ఉంది. తమిళ ప్రేక్షకులతో పాటు తెలుగు ప్రేక్షకులు కూడా ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి చూపిస్తున్నారు.

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com